క్లుప్తంగా

ఘనంగా ఆలయ వార్షికోత్సవం


ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

గుర్ల: మండలంలోని గుజ్జింగివలసలో రామాలయం వార్షికోత్సవాన్ని గ్రామస్తులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు చేశారు. జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు , వైఎస్సార్‌సీపీ నాయకులు కె.వి.సూర్య నారాయణరాజు, పొట్నూరు సన్యాసినాయుడు, బెల్లాన బంగారునాయుడు , తోట తిరుపతిరావు, కెంగువ మధుసూధనరావు స్వామివారిని దర్శించుకున్నారు.

కేజీబీవీలో ప్రవేశాలకు దరఖాస్తులాహ్వానం

మెరకముడిదాం: స్థానిక కస్తుర్బా గాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ)లో 6వ తరగతి, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశా లకు, 7,8,9 తరగతుల్లో మిగులు సీట్లకు ఈనెల 12వ తేదీ నుంచి విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని కేజీబీవీ ఎస్‌ఓ ఎస్.కె. గౌష్యా బేగమ్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. పూర్తి సమాచారం కోసం ఫోన్ నంబర్ 79010 98523ను సంప్రదించాలని సూచించారు.

ఆలయ అభివృద్ధి పనుల ప్రారంభం


మెరకతల్లి ఆలయంలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో నాయకులు, గ్రామపెద్దలు

మెరకముడిదాం: మండల కేంద్రంతో పాటు సోమలింగాపురం, ఎం.పాలెం గ్రామాల ఇలవేల్పు మెరకతల్లి అమ్మవారి ఆలయంలో మెరకముడిదాంకు చెందిన పక్కి జయలక్ష్మి రూ.2 లక్షలతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టారు. ఈ పనులను రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ సభ్యుడు కె.ఎస్.ఆర్.కె.ప్రసాద్, పీఏసీఎస్ అధ్యక్షుడు కె.గుర్రాజు శనివారం ప్రారంభించారు. దాత జయలక్ష్మి ఆర్థిక సహకారంతో ఆలయం చుట్టూ పార్కింగ్ టైల్స్, పధానగేటు, క్యూలైన్ గేట్లు నిర్మించారు. దాతను నాయకులు, గ్రామపెద్దలు అభినందించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు మురహరిరావు, వెంకటరావు, సీతాపతి తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల ఫ్లాగ్ మార్చ్


చీపురుపల్లి: చీపురుపల్లి మెయిన్‌రోడ్‌లో కవాతు నిర్వహిస్తున్న పోలీసు బలగాలు

చీపురుపల్లి: త్వరలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఆదేశాల మేరకు నియోజకవర్గ కేంద్రం చీపురుపల్లిలో కేంద్ర పోలీసు బలగాలు, సివిల్ పోలీసులు సంయుక్తంగా శనివారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించాయి. ప్రశాంతంగా పోలింగ్ నిర్వహణ, ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకు నేందు పోలీసు విభాగం భద్రత, భరోసా కల్పించనుందని ప్రజలకు చెప్పేందుకు ఈ కవాతు నిర్వహించినట్లు సీఐ షణ్ముకరావు చెప్పారు. పట్టణంలోని రైల్వేస్టేషన్ వద్ద ప్రారంభమైన పోలీసుల కవాతు గాంధీబొమ్మ జంక్షన్, మెయిన్‌రోడ్, మూడు రోడ్ల జంక్షన్, లావేరురోడ్, ఆంజనేయపురం తదితర ప్రాంతాల్లో సాగింది. కార్యక్రమంలో ఎస్ఐలు కె.కిరణ్‌కుమార్‌నాయుడు, లోకేష్ పాల్గొన్నారు.

గరివిడిలో..

చీపురుపల్లిరూరల్(గరివిడి): సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గరివిడిలో కేంద్ర, రాష్ట్ర పోలీసు బలగాలు శనివారం ఫ్లాగ్ మార్చ్ నిర్వ హించాయి. గరివిడి ప్రధాన రహదారి, కొండపాలెం, కోడూరు మీదుగా ఫ్లాగ్ మార్చ్ సాగింది. సీఐ షణ్ము ఖరావు, ఎస్ఐ ఎల్. దామోదరరావు పాల్గొన్నారు.

ఉత్కంఠ భరితంగా..


పోటీల్లో దౌడు తీస్తున్న గుర్రం

లక్కవరపుకోట: మండలంలోని లచ్చంపేట గ్రామంలో వీరమాంబ సహిత గిరినాగేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని శనివారం సాయంత్రం నిర్వహించిన అంతర్ జిల్లాల గుర్రం పరుగు పందెం పోటీలు ఉత్సాహంగా, ఉత్కంఠ భరితంగా సాగాయి. ఈపోటీల్లో వివిధ జిల్లాలకు చెందిన 14 గుర్రాలు పాల్గొన్నాయి. అనకాపల్లి జిల్లా దేవరాపల్లికి చెందిన రాఖీ గుర్రం ప్రథమస్థానంలో, దాడి హనుమంతునూక రాజుకు చెందిన గుర్రం ద్వితీయ స్థానంలో,అలమండకు చెందిన శ్రీసురాజు గుర్రం తృతీయ స్థానంలో నిలిచాయి. వరుస ఆరుస్థానాల్లో నిలిచిన విజేతలకు నిర్వాహకులు నగదు బహుమతులు అందజేశారు.

అభివృద్ధి, సంక్షేమంలో భళా.. భీమాళి

- అభివృద్ధి పథంలో భీమాళి
- ప్రభుత్వ భవనాలు, అభివృద్ధి పనులకు వెచ్చించిన మొత్తం: రూ.2.36 కోట్లు
- పథకాల రూపంలో ప్రజలకు కలిగిన లబ్ధి : రూ.10.17 కోట్లు
- జగనన్న లేఅవుట్, ఇళ్ల నిర్మాణాలకు కేటాయించిన మొత్తం: రూ.1.42 కోట్లు


భీమాళిలో ప్రభుత్వ పరిపాలనా భవనాలు, పాఠశాల సముదాయం


భీమాళి గ్రామం


గ్రామ శివారులోని ఓ వీధిలో నిర్మించిన సీసీ రోడ్డు


తాజాగా నిర్మించిన సీసీ కాలువ

ఇదీ కదా.. అభివృద్ధి

లక్కవరపుకోట: మండలంలోని భీమాళి గ్రామం అభివృద్ధి పథంలో పయనిస్తోంది. గత ప్రభుత్వంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన ఈగ్రామంలో వైఎస్సార్‌సీపీ అధికారం లోకి వచ్చిన తర్వాత అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు ప్రజల సంతృప్తస్థాయిలో జరిగాయి. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందడమే కాకుండా వివక్షతకు తావులేకుండా అభివృద్ధి పనులు చేపట్టారు. సుమారు రూ.38 లక్షలతో గ్రామ సచివాలయ భవనాన్ని, రూ.28 లక్షలతో రైతు భరోసా కేంద్రం, రూ.23 లక్షలతో హెల్త్ వెల్‌నెస్ కేంద్రం భవనాలను నిర్మించారు. నాడు–నేడులో భాగంగా గ్రామం లో ప్రాథమిక పాఠశాలను సుమారు రూ.67 లక్షలతో ఆధునికీకరించారు. ఉపాధి హామీ, గడపగడపకు మన ప్రభుత్వం నిధులు రూ.80లక్షలతో 1.3 కిలోమీటర్ల మేర సీసీరోడ్లు, డ్రైనేజీలు నిర్మించారు. జగనన్న లేవుట్ ఏర్పాటు చేసి 58 మందికి ఇళ్ల స్థలా లు మంజూరు చేసి, నిర్మాణాలకు లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందజేసింది. ఇందుకోసం రూ.1.42 కోట్లు కేటాయించింది. అభివృద్ధి, ప్రజాసంక్షేమానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇస్తోందని చెప్పేందుకు ఈ గ్రామమే నిదర్శనం. ఈ గ్రామ ప్రజలకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రత్యక్ష నగదు బదిలీ(డీబీటీ) విధానంలో రూ.10,17,12,991 మేర లబ్ధి చేకూరింది.



సంక్షేమం, అభివృద్ధికి సమప్రాధాన్యం

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రజాసంక్షేమం, గ్రామాల అభివృద్ధికి సమప్రాధాన్యం ఇస్తోంది. గ్రామంలో అభివృద్ధి పనులకు ప్రభుత్వం కోట్ల రూపాయలు మంజూరు చేసింది. పార్టీలతో సంబంధం లేకుండా అర్హులందరికీ పథకాలు అందించా రు. సచివాలయం ద్వారా ప్రభుత్వ సేవలన్నీ ప్రజలకు గ్రామాల్లోనే అందుతున్నాయి. రైతుభరోసా కేంద్రం ద్వారా విత్తనాలు, ఎరువులు సరఫరా చేస్తున్నారు. వలంటీర్లు ప్రతీ నెల ఒకటో తేదీన ఉదయాన్నే వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు పింఛన్ అందిస్తున్నారు. ఈ ప్రభుత్వ పనితీరుపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారు.

– కొయ్యాన కృష్ణ, సర్పంచ్, భీమాళి


రైతు భరోసా కేంద్రం

పథకాల రూపంలో ప్రజలకు ప్రత్యక్ష నగదు బదిలీ(డీబీటీ) ఇలా..

పథకం	లబ్ధిదారులు	నగదు
జగనన్న అమ్మఒడి	175	రూ.78,60,589
విద్యాదీవెన	108	రూ.45,15,569
వసతిదీవెన	81	రూ.14,61,159
వైఎస్సార్ రైతు భరోసా	366	రూ.1,74,05,000
ఉచిత పంటల బీమా	208	రూ.9,22,917
సున్నా వడ్డీ పంట రుణాలు	36	రూ.74,274
రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ	28	రూ.57,419.
వైఎస్సార్ పెన్షన్ కానుక	429	రూ.4,06,67,500
వైఎస్సార్ చేయూత	209	రూ,90,93,750
వైఎస్సార్ ఆసరా	354	రూ.57,96,609
మహిళలకు సున్నావడ్డీ	534	రూ.8,12,557
వైఎస్సార్ ఈబీసీ నేస్తం	18	రూ.4,50,000
వైఎస్సార్ కల్యాణ మస్తు	2	రూ.1,00,000
వైఎస్సార్ ఆరోగ్యశ్రీ	92	రూ.27,14,496
వైఎస్సార్ ఆరోగ్య ఆసరా	47	రూ.3,01,750
హౌసింగ్	53	రూ.67,36,850
వైఎస్సార్ బీమా	4	రూ.4,99,999
వైఎస్సార్ వాహనమిత్ర	29	రూ.8,80,000
జగనన్న చేదోడు	43	రూ.7,50,000
రైస్ కార్డుదారులకు కోవిడ్ ప్రత్యేక సహాయం	551	రూ.5,51,000
జగనన్న తోడు (వడ్డీ)	75	రూ.41,553

ఉత్సాహంగా షటిల్ పోటీలు


విజేతలకు బహుమతులు అందజేస్తున్న సింహాచలం వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు

చీపురుపల్లి: విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ పుట్టిన రోజును పురస్కరించుకుని బెల్లాన సింహాచలం వెల్ఫేర్ మెమోరియల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలను శుక్రవారం రాత్రి నిర్వ హించారు. స్థానిక బెల్లాన సింహాచలం వెల్ఫేర్ మెమోరియల్ ఇండోర్ స్టేడియంలో ఈటోర్నమెంట్‌ను ఎస్ఐ కె.కిరణ్‌కు మార్‌నాయుడు ప్రారంభించారు. డబుల్స్ విభాగంలో జరిగిన ఈ పోటీ ల్లో చీపురుపల్లి, గరివిడి, మెరకముడిదాం, గుర్ల మండలాల నుంచి దాదాపు 30 జట్లు పాల్గొన్నాయి. శనివారం తెల్లవారు జాము వరకు పోటీలు ఉత్సాహంగా సాగాయి. ప్రథమస్థానంలో నిలిచిన చీపురుపల్లికి చెందిన మహేష్, దినేష్ జట్టుకు రూ.5 వేల నగదు బహుమతి, అలాగే ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన జట్లకు రూ.3 వేలు, రూ.2 వేలు నగదు బహుమతిని సింహాచలం వెల్ఫేర్ మెమోరియల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.సన్యాసిరావు అందజేశారు. టోర్నమెంట్ బెస్ట్ ప్లేయర్‌గా ఒమ్మి సురేష్ నిలిచారు. సింహా చలం వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి ఎస్.రాధాకృష్ణ, ఇతర ప్రతినిధులు శ్రీనివాసపట్నాయక్, మురళీమోహన్, రమేష్‌నాయుడు, భగవాన్, స్వరూప్, వేణు, మురళీ, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

బొండపల్లి: విధిగా పౌష్టికాహారం తీసుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చని స్త్రీశిశుసంక్షేమశాఖ జాయింట్ డైరెక్టర్(ఐసీడీఎస్ జేడీ) మనోరంజని అన్నారు. పౌష్టికాహార పక్షోత్సవాల్లో భాగంగా గొట్లాం గ్రామ అంగన్‌వాడీ కేం ద్రం-2 పరిధిలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా జేడీ మనోరంజని మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు నాణ్యమైన పౌష్టికాహా రం అందజేస్తోందని తెలిపారు. రోజూ మనం తీసుకునే ఆహారంలో చిరుధాన్యాలు, ఆకుకూరలు ఉండేలా చూసుకోవాలన్నారు. సేంద్రియ ఎరువులతో పండించిన ఆహార ఉత్పత్తులకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. చిన్నారులకు బయట లభించే జంక్ ఫుడ్ కాకుండా ఇంట్లో తయారు చేసే తినుబండారాలే ఇవ్వాలని అన్నారు. ఐసీడీఎస్ పీడీ శాంతకుమారి మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, కిశోర బాలికలు పౌష్టికాహారం తీసుకోవాల్సిన ఆవశ్యకతను వివరిం చేందుకు ప్రతీ ఏడాది ప్రభుత్వం పౌష్టికాహార వారోత్సవాలు నిర్వహిస్తోందని చెప్పారు. ఆహారంలో మునగాకు, తెలగ పిండి, బెల్లం వంటి పదార్థాలను ఉపయో గించడం ద్వారా రక్తహీనత సమస్యనుంచి బయట పడవచ్చన్నారు. పీఏసీఎస్ అధ్యక్షుడు మహంతి రమణ, మాజీ సర్పంచ్ ఎం.తులసీరావు, ఐసీడీ ఎస్ సూపర్‌వైజర్లు టి.జానకి, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.


బొండపల్లి: గొట్లాంలో నిర్వహించిన ర్యాలీలో ఐసీడీఎస్ జేడీ మనోరంజని, తదితరులు


చీపురుపల్లి: చీపురుపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు,ఐసీడీఎస్ అధికారులు

పౌష్టికాహారాన్ని సద్వినియోగించుకోవాలి

చీపురుపల్లి: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం సరఫరా చేస్తున్న పౌష్టికాహారాన్ని బాలింతలు, గర్భిణీలు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీ ఎస్ పీఓ కె.వి.ఎస్.రాజేశ్వరి సూచించారు. పట్టణంలోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో పౌష్టికాహార పక్షోత్సవాలను శనివారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతీ అంగన్‌వాడీ కేంద్రంలో పక్షోత్సవాలు నిర్వహించాలని అంగన్‌వాడీ కార్యకర్తలకు సూచించారు. మాతా, శిశు మరణాలు తగ్గించేందుకు, చిన్నారులు ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంతో ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందజేస్తోందన్నారు. అనంతరం ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం నుంచి మెయిన్‌రోడ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు జె.పైడిమంగమ్మ, జె.లక్ష్మి, టి.శ్రీదేవి, ఎం .నాగమణి, చీపురుపల్లి, మెరకముడిదాం మండలాల అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటింటా సంక్షేమ సంతకం


గజపతినగరం: పురిటిపెంట న్యూకాలనీలో ఇంటింటికీ కరపత్రాలు అందజేస్తున్న ఎంపీటీసీ రేగలత తదితరులు


బొండపల్లి: గొట్లాంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు


గంట్యాడ: పెదవేమలిలో వృద్ధురాలికి కరపత్రం అందజేస్తున్న ఎంపీటీసీ భవాని

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో సంక్షేమ పథకాల ద్వారా ఇంటింటికీ చేకూరిన లబ్ధిని ప్రజాప్రతినిధులు, వలంటీర్లు, గృహసారథులు ప్రజలకు వివరిస్తున్నారు. ప్రతీ కుటుంబానికి ఈ అయిదేళ్ల పాల నలో ఏయే పథకాల ద్వారా ఎంత మేర లబ్ధిచేకూరిందనే వివరాలతో ముద్రించిన కరపత్రాలను అందిస్తున్నారు. గజపతినగరం నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో శనివారం ఈ కార్యక్రమం నిర్వహించారు. గజపతినగరం మండలంలోని పురిటిపెంటలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీటీసీ– 2 రేగలత, గ్రామసచివాలయ కన్వీనర్ రేగ సురేష్(గోవింద), బొండపల్లి మండలంలోని గొట్లాం గ్రామంలో పీఏసీఎస్ అధ్యక్షుడు మహంతి రమణ, మాజీ సర్పంచ్ మీసాల తులసీరాం, గంట్యాడ మండలంలోని పెదవేమలి గ్రామంలో ఎంపీటీసీ పొటుపు రెడ్డి భవాని పాల్గొన్నారు.

– గజపతినగరం/ బొండపల్లి/గంట్యాడ

చేసిన మంచిని వివరిద్దాం...


చీపురుపల్లిరూరల్(గరివిడి): గెడ్డపువలసలో బూత్ కమిటీ సభ్యులు, గృహసారథులతో వైఎస్సార్‌సీపీ గరివిడి మండల అధ్యక్షుడు కృష్ణంనాయుడు

చీపురుపల్లిరూరల్(గరివిడి): వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రతి కుటుంబానికి పథకాల రూపంలో చేసిన మేలు, గ్రామాల్లో చేసిన అభివృ ద్ధిని ప్రజలకు వివరిద్దామని మాజీ ఎంపీపీ, వైఎస్సార్‌సీపీ గరివిడి మండల అధ్యక్షుడు కొణిశ కృష్ణంనాయుడు అన్నారు. గరివిడి మండలంలోని గెడ్డపువలసలో 'మేము సిద్ధం..మా బూత్ సిద్ధం' కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. బూత్ కమిటీ సభ్యులు, గృహసారథులు,సచివాలయ కన్వీనర్లు గ్రామంలో ఇంటింటికీ వెళ్లి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన పథకాలను వివరించా లని సూచించారు. ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త, అభిమాని సైనికుడిలా పనిచేయాలని కోరారు.

ప్రతీ కుటుంబానికి మంచి చేశాం

దత్తిరాజేరు: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో పథకాల ద్వారా ప్రతీ కుటుంబానికి మేలు జరిగిందని వైఎస్సార్ సీపీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మంత్రి అప్పలనాయుడు, జేసీఎస్ కన్వీనర్ మహాదేవ ఫణీంద్రుడు అన్నారు. మండలంలోని ఎం.లింగాలవలసలో 'మేము సిద్ధం ..మా బూత్ సిద్ధం' కార్యక్రమం శనివారం నిర్వహించారు. బూత్ కమిటీ సభ్యులు, గృహసారథులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేసిన పథకాలు, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించి, ఎన్నికల్లో వారి మద్దతు కోరాలని సూచించారు.


దత్తిరాజేరు: ఎం.లింగాలవలసలో 'మేము సిద్ధం..మా బూత్ సిద్ధం' కిట్లు అందజేస్తున్న మండల నాయకులు

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
విజయనగరం
9951602843
Office mail : vzmadvt@gmail.com

శివోహం


వేపాడ: బల్లంకిలో శివలింగానికి నక్షత్ర హారతి ఇస్తున్న అర్చకుడు

మహా శివరాత్రి పర్వదినం నేపథ్యంలో శుక్రవారం, శనివారం శివాలయాలకు భక్తులు పోటెత్తారు. పలువురు భక్తులు శుక్రవారం రాత్రి అంతా జాగరణ, ఉపవాసదీక్షలు చేసి శనివారం ఉదయం శివాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు.

– ఎస్.కోట/లక్కవరపుకోట/ కొత్తవలస/వేపాడ/జామి


ఎస్.కోట: పుణ్యగిరి మెట్ల మార్గంలో భక్తుల రద్దీ


లక్కవరపుకోట: ఎల్.కోటలో వీరభద్రస్వామిని ఊరేగిస్తున్న భక్తులు


కొత్తవలస : ఓం సదనం ఆశ్రమంలో శివలింగాలకు అభిషేకాలు చేస్తున్న అర్చకులు


జామి: భీమసింగి వేణుగోపాలస్వామి ఆలయంలో భజనచేస్తున్న మహిళలు